
# 'జీవితం అంటే ఇదేనా?'

లక్ష్మీ భారతీ రెడ్డి



ప్రియమైన స్నే'హితురాలు' అంకితకు జీవిత రాయుట!

"ఎలా ఉన్నావే? నేను మాత్రం ఏదో ఇలా బ్రతికేయక తప్పడం లేదు. ఎందుకంటే ఏం చెప్పను? కలలు కల్లల్లయ్యాయని చెప్పేందుకు మొహమాటం. నేనేం పొందానో, ఏం పోగొట్టుకున్నానో రాసేందుకు స్వాభిమానం సకుటుంబ సపరివార సమేతంగా అడ్డొస్తోంది. నిజం చెప్పాలన్నా ఒక్కోసారి భయపడక తప్పదేమో! అలాగని అబద్ధం చెప్పలేను కనుక నిజమే నా మనఃసాక్షిగా రాస్తున్నా! నా జీవితం సాక్షిగా నేను నీకు రాస్తున్న ఈ ఉత్తరంలో ప్రతి అక్షరం నా మనసుకు అద్దం. ఇది మాత్రం అబద్ధం కాదే! మన స్నేహం తోడు!

నీకు గుర్తుందటే? మన కాలేజీ చదువులు పూర్తయి విడిపోయిన ఆ రోజుల్లో మనం వాదించుకున్నాం.... ఆ కట్టుకున్నవాడు పేదాడైనా పర్వాలేదు మనిషిగా గుర్తించి, గౌరవంగా చూస్తే చాలు అని నువ్వన్నావ్. మరి నేనో పొగరుబోతుని కదా! అందుకే కట్టుకోబోయేవాడు డబ్బున్నవాడైతే చాలు అని నేనన్నాను. నువ్వే రైట్ అనేందుకు ధైర్యం చాలీ చాలనంతగా ఉంది.

ఆయనకు డబ్బూ, హోదా అన్నీ ఉన్నాయి. కానీ మా ఇద్దరి మధ్య భూమ్యాకాశాల వ్యత్యాసం ఉంది. వారికి అర్ధరాత్రి వరకు పార్టీలు, హంగామాలు. పెళ్ళాం తిందో లేదో అన్న ధ్యాసే లేదు. ఎదురుచూపుల విలువ తెలీదు. సుఖం అడ్రస్ ఏమిటో నాకంతకన్నా తెలీదు. దుఃఖం మాత్రం దగ్గర చుట్టమైంది. ఎందుకిలా నా జీవితం చిందరవందర అయిందో నన్ను నేనే ప్రశ్నించుకుంటే సమాధానం (రా) లేదు. కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఉండవు.

ఎందుకోనే ఎండమావిలోని నీళ్ళలా అన్నీ అందినట్టే అంది అన్నీ దూరమవుతున్నాయి. బరితెగించి ఇంకో దారి చూసుకోనూ లేను. సర్దుకుపోతూ ప్రతి క్షణం ఛస్తూ బ్రతకనూ లేను. నా దారెటో నాకే తెలీని నేపథ్యంలో నా కన్నీళ్ళ బరువును నీతో పంచుకోవాలని ఆరాటపడ్తున్నాను. పెళ్ళయిన కొత్తల్లో తప్ప ఇంత వరకు మేం కలిసి భోంచేసిన రోజులు లేవు. అర్ధరాత్రో, అపరాత్రో ఆయనొచ్చినాక 'రండి భోంచేద్దాం' అంటే 'నో, ఐ ఫినిష్డ్' అని సింపుల్‌గా చెప్పి బెడ్ ఎక్కేస్తారు.

తెల్లారాక బెడ్‌కాఫీతో హాజరై నిద్ర లేపితే 'నో' అని లేచి తయారై వెళ్ళిపోతారు. ఎందుకిలా



## అంత్రామాలీ అపోహ

బాలీవుడ్ సెక్స్‌బాంబ్ అంత్రామాలీ 'కంపెనీ', 'రోడ్' సినిమా హీరో వివేక్ ఒబెరాయ్‌ను తన కంటే తక్కువ గ్రేడ్ హీరోగా చూసింది. అంతేకాదు రామ్‌గోపాల్‌వర్మ అండ చూసుకొని వివేక్‌ను ఓ ఆట ఆడించింది. అంత్రామాలీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు రామ్‌గోపాల్‌వర్మను అంటిపెట్టుకుని ఉంది. కానీ వివేక్ ఒబెరాయ్ టాప్ హీరో లెవెల్‌కు ఎదిగి పోయాడు. ఆ విషయాన్ని గ్రహించిన అంత్రామాలీకి అపోహలన్నీ తొలగి మళ్ళీ వివేక్ పంచన చేరాలని ప్రయత్నించింది. అయితే వివేక్ మాత్రం నీలాంటి సి గ్రేడ్ హీరోయిన్లతో నాకేంటి, ఐశ్వర్యలాంటి ఏ గ్రేడ్ హీరోయిన్లతో ఆఫర్స్ వస్తుంటే అని అంత్రామాలీని దూరంగా నెట్టేశాడట.

జరుగుతోంది?

నేనందంగా లేనా....?

ఓ ముద్దూ ముచ్చటా దేనికీ నోచుకోవడం లేదు. నా తప్పేమీ లేకుండానే శిక్షకు గురవుతున్నాను. ఒక్కోసారి అనిపిస్తోంది ఈ బ్రతుకు భారమైనప్పుడు ఎందుకిలా ఏ సుఖ సంతోషాలకూ నోచుకోకుండా బ్రతకడం అని? ఇంకోప్రక్క మిణుకుమిణుకు మంటున్న మరో ఆశ, నాకూ మంచి రోజులు రాకపోతాయా.... అని! ఏమో కాలమే చెప్పాలి, నిర్ధారించాలి. ఈ గతుకుల జీవితంలో ఏ కొద్దిపాటి అతుకులైనా వస్తాయా అని?

ఒక్కటి చెప్పవే అంకితా!

ఈ మగాళ్ళు చేస్తున్న నిర్లక్ష్యమే గనుక మనం చేస్తే సహించగలరా? మనల్ని భరించగలరా? సమాజంలో ఎంత పరువు ప్రతిష్ఠలున్న మగాడ్నైనా నడి బజారులో అతని పరువు నిలబెట్టడానికి ఎంతసేపు పడుతుంది? అతనికి కంచంలో అన్నంపెట్టి తినేలోపునే మరో మంచంలో వాలిపోయి, అంతా సర్దుకుని, రాని నవ్వు ముఖంలో పులుముకుని తిరిగి అతన్ని సమీపిస్తే ఏం చెయ్యగలడు?

నో... నథింగ్ హి కెన్ డు!

ఇదే విషయం ఎందరో మగాళ్ళకు అర్థం కాదు. భార్యంటే పురాణాల్లో, ఇతిహాసాల్లో ఎన్నో రకాల నిర్వచనాలు చెప్పారు. కానీ అవన్నీ పుస్తకాలకే పరిమితం కదూ!

తన కోసం, తన కొరకు, తనే దైవంగా భావించే ఓ మనిషి ఇంటిలో ఎదురుచూస్తూ ఉంటుందని ఈ మగాళ్ళు గుర్తించరు. ఎంతసేపూ వారి ధోరణి వారిదే. డబ్బుంటే సరిపోదు. జీవితానికి హోదాల పరదాలు అవసరం లేదు. కాగితాల కట్టల్లో జీవితం లేదు. కన్నీళ్ళను అవి కొనలేవు. కరుణ, ఆప్యాయత, అనురాగాల్ని అవి పంచలేవు. అవసరాలను తీర్చగలవేమో గాని మనిషిని మార్చలేవు. ఆశలను జయించలేవు. మనిషిని మనిషిగా బ్రతకనివ్వలేవు. మరో మనిషి అంతరాత్మ క్షోభను అర్థం చేసుకోనివ్వవు. ఎవరి దుస్థితి ఏమిటో, దుఃఖం ఏమిటో పట్టించుకోనివ్వవు.

ఇన్నేళ్ళ జీవితంలో నా అనుభవం నాకు నేర్పిన పాఠాలు ఇవి.

ఎందరో తమ జీవిత కాలంలో తెలుసుకోలేని నిజాలు ఇవి.

ప్రతి మనిషి ఆలోచించి అడుగేయాల్సిన నిత్యసత్యాలు ఇవే!


నువ్వూ నీ మనస్సాక్షిగా ఉత్తరం రాస్తావని ఆశిస్తూ...

నీ స్నేహితురాలు,
జీవిత.

*డియర్ నేస్తం జీవితా!*

నీ ఉత్తరం అందింది. చదివాక నాలో ఎంతో గందరగోళం చెలరేగింది. ఆలోచించి ఆలోచించి బుర్ర వేడెక్కిపోయింది. ఉన్న పళాన నీ దగ్గరకొచ్చి నిన్నోదార్చాలని అనిపించింది. మన జీవితం చక్కదిద్దుకోవడం మన చేతుల్లోనే ఉంది. సంసారాన్ని స్వర్గంగా మలచుకోవాలన్నా,

**(18వ పేజీ చూడండి)**



## ప్రియుడికి దూరం

బిపాసాబసు ప్రియుడు జాన్ అబ్రహామ్‌కు దూరం అవుతోందన్న వార్తలు బాలీవుడ్‌లో గుప్పుమంటోంది. జాన్ అబ్రహామ్ చేసిన మ్యారేజ్ ప్రపోజల్‌ను బిపాసా తిప్పి కొట్టింది. ప్రస్తుతానికి పెళ్ళి చేసుకోవడం తన కెరీర్‌కు అంత మంచిది కాదని బిపాసా భావిస్తోంది. అందువల్లనే ఈ నిర్ణయం తీసుకుంది. దీనితో జాన్ అబ్రహామ్ వెళ్ళి తారా శర్మ ఒళ్ళో వాలాడన్నది బాలీవుడ్ భోగట్టా. వారిద్దరూ కలిసి ఓ సినిమాలో యాక్ట్ చేస్తున్నారు. ఆ సమయంలో జాన్, తారా శర్మల మధ్య దూరం తొలగి దగ్గరయ్యారట.

100% AYURVEDIC PRODUCT

గ్యాస్‌ట్రబుల్‌తో బాధపడుతున్నారా?
మలబద్ధకముతో
ఇబ్బంది పడుతున్నారా ?
కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి సంబంధించిన వ్యాధులకు అనేక సంవత్సరముల నుండి ప్రయోగములు చేసి చంద్రికా వారిచే తయారుచేయబడినటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు

క్యాప్‌జైమ్
చూర్ణము




జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము, ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక రకములైనటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మూలికలతో తయారుచేయబడినది.

ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన ఎటువంటి సైడ్ఎఫెక్ట్స్ రావు

మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.
పార్కురోడ్, విజయవాడ - 1. ఫోన్ : 2424133.

# జీవితం అంటే ఇదేనా?

(5వ పేజీ తరువాయి....)

నరకంగా మార్చుకోవాలన్నా మన వల్లే అవుతుంది. అఫ్‌కోర్స్, ఇందుకు తగ్గ పరిస్థితులు ఉండాలన్నది నిజమే. నీ ప్రతి ప్రశ్నకు సమాధానం రాద్దామనే ఉంది. కానీ రాసి మళ్ళీ నిన్ను ఏడిపించడం సబబు కాదని ఆగిపోయాను. అలాగని రాయకుండా ఉండనూ లేను. ఏదేమైనా నా అనుభవాలు రాస్తున్నాను.

జీవితం అంటే ఏమిటో, దాని లోతుపాతులు ఏమిటో తెలీని ఆ రోజుల్లో దాన్ని గురించి అందంగా ఊహించుకున్నాం.

జీవితం అంటే ఏడ్పించేది, ఏడ్పులోనూ నవ్వించేది.

జీవితం అంటే వేదనలోనూ మరోదారి కోసం అన్వేషించమని ఆజ్ఞాపించేది. పచ్చిగా చెప్పాలంటే ఎవరికైనా జీవితమంటే జైలు.

కానీ ఇవి అందరికీ వర్తించవు నాలా. వర్తించవచ్చు నీలా.

ఒక స్నేహితురాలిగా నీ బాధను అర్థం చేసుకోగలను. కానీ ఆల్‌రెడీ అన్నీ ఉండి, అన్నీ పోగొట్టుకున్న నీకు నేనేం సలహా ఇవ్వగలనా? అన్నది నాకో పెద్ద ప్రశ్న. మనస్సాక్షిగా నా అనుభవాలు రాయమన్నావు కాబట్టి అక్షరం పొల్లు పోకుండా నా జీవితం గురించి రాస్తున్నా.

*అంకితా!*

ఇప్పటివరకు, ఈ క్షణం వరకు నేను సంతోషంగానే ఉన్నాను. ఇక ఎప్పటికీ సంతోషంగా ఉంచాల్సిన బాధ్యత ఆ పై వాడిదే. మా వారు చాలా మంచివారు. తమాషాకైనా కసరరు, కోప్పడరు. ఎప్పుడూ నవ్వటం, ఆనందంగా ఉండటం మినహా ఏడ్చి ఎన్నేళ్ళయ్యిందో నాకే తెలీదు. నాకు తలనొప్పి వచ్చినా తనే విలవిలలాడే మనస్తత్వం ఆయనది. అది నా అదృష్టం. ప్లీజ్ బాధపడకేం! వారు డబ్బున్నవారు కారు. ఏదో ప్రైవేటు కంపెనీలో క్లర్క్‌గా వర్క్ చేస్తున్నారు. చాలీ చాలని సంపాదన కాదు. అలాగని అన్ని కోర్కెల్ని సవాల్ చేసేంత ఆదాయమూ లేదు. ఏమైతేనేం మనిషిని సుఖపెట్టేది డబ్బే కాదు అనేందుకు నికార్సయిన నిదర్శనాలు మా జీవితాలు.

పాపం నా కోసం ఆయన చేయనివి లేవు. నేను కొంచెం నీరసంగా కనిపిస్తే చాలు ఇక ఆఫీసుకు 'డుమ్మా' కొట్టేసి ఇంటిమనిషి, వంట మనిషి ఇలా అన్ని అవతారాలూ ఎత్తేస్తారు. నాతో రాత్రులు కలిసి భోం చేయనిదే వారికి కడుపు నిండినట్టుండదు. ఆఫీసు నుండి ఇంటికొస్తే చాలు 'అంకితా' మై డార్లింగ్ అంటూ ఒకటే అల్లరి. మరీ ఆదివారం అయితే ఇంకాస్త ఎక్కువే. అన్నట్టు ఆదివారం అంటే గుర్తొచ్చింది. ప్రతి ఆదివారం నాకు సెలవుదినం తెలుసా. అంటే ఆ రోజు బ్రేక్‌ఫాస్ట్ దగ్గర నుండి డిన్నర్ వరకు అంతా బయటే. మధ్యలో సినిమా సందడి కూడా. దీని గురించి వివరంగా రాయనా?!



## పాపం రాణి!

వివేక్ ఒబెరాయ్ అండ చూసుకొని సినిమాల్లో ఛాన్స్‌లు కొట్టేదామన్న రాణీముఖర్జీ కల పాపం నెరవేరడం లేదట. ఒక పక్క రాణీముఖర్జీ అతన్ని తన ప్రేమమైకంలో ముంచెత్తాలనుకున్నా, వివేక్ మాత్రం ఐశ్వర్య వెంట పరుగెత్తుతున్నాడు. పైగా రాణీముఖర్జీ 'సాథియా' సూపర్ హిట్ అయిన తరువాత ప్రస్తుతం రెమ్యూనరేషన్ భారీగా పెంచేసిందట. దీనితో అటు వివేక్ ద్వారాగానీ, ఇటు నిర్మాతల ద్వారాగానీ ఆఫర్స్ రాక చింతిస్తోందట!

మా పెళ్ళయి కొద్ది రోజులు జరిగాక, ఇద్దరం ఒకరిలో ఒకరంగా కలిసిపోయాక ఓ రోజు...

'రేపు ఆదివారమోయ్' నన్నల్లుకుపోతూ అన్నారాయన.

'ఇదీ బానే ఉందండి. ఈ రోజు శనివారమైతే రేపు ఆదివారం కాక సోమవారం అవుతుందా?' ఆయన ముక్కును నొక్కుతూ జవాబిచ్చాను.

'అంటే నాకు రేపు ఆఫీసు సెలవ్'.

'ఇది మామూలు విషయమేగా ప్రత్యేకంగా చెప్పడం దేనికి?'

'ఎందుకంటే రేపటి నుంచి ప్రతి ఆదివారం నీకూ సెలవే'!

'నాకూ సెలవా? అయ్యగారికి వెర్రి ముదిరినట్టుంది. నాకు సెలవేమిటి?'

'అవును అంకితా! ఇది జోక్ కాదు నిజం. ప్రతి మనిషి వారంలో ఓ రోజు సెలవు తీసుకుంటాడు. మరి ఆడదానికి ఎందుకని సెలవు లేదు?'

'అయ్యా మహానుభావా! ఆడదే సెలవు తీసుకుంటే ఇంటి, వంట పనులు ఎవరు చూసుకుంటారు?' ఆశ్చర్యంగా అడిగాన్నేను.

'అవసరం లేదు. బ్రేక్‌ఫాస్ట్ టు డిన్నర్ అంతా బైట అయితే ఇక పనేమిటి?'

'ఎందుకండీ డబ్బు దండగ. అయినా మన ఇంటి వంటకాల రుచి హోటల్ తిండికి వస్తుందా?'

'జస్ట్ ఫర్ ఛేంజ్. నువ్వు మాట్లాడకు' అంటూ నా నోరు నొక్కేశారు.

ఆ రాత్రి ఆయన ఆడవారి పట్ల చూపిస్తున్న అభిమానానికి, ఆలోచనకు మానవత్వానికి మనసులోనే జోహార్లు అర్పించాను.

నాకేం ఇవ్వకపోయినా, మంచి మనసున్న భర్తను ఇచ్చినందుకు ఆ భగవంతుడికి వేనవేల కృతజ్ఞతలు తెలుపుకున్నాను.

మా జీవితాలు తెరచిన పుస్తకాలు. అందులో ఏం రాసుందో మాకు చిరపరిచితాలు. మగాళ్ళంతా ఒకలా ఉండరు. అందరి మనస్తత్వాలూ ఒకలా వుండవు. మనిద్దరి విషయమే చూడు. మీ వారు ... సారీ నేను కామెంట్ చేయడం లేదు. మా వారు 24 క్యారెట్ల బంగారం లాంటి వారు. మన చేతుల్లో ఏదీ లేదన్నది నిజమే అయినా ప్రయత్నిస్తే ఏదీ అసాధ్యం కాదు. అన్నదీ అబద్ధం కాదు. మీ వార్ని మార్చుకోవడం నీ చేతుల్లోనే ఉంది. చెప్పేందుకే నీతులున్నాయని అనుకోకపోతే ప్రయత్నించు.

ఆకాశగంగను భూమికి చేర్చిన భగీరథుని కథ!

మగువ మాంచాలి కథ!

వాల్మీకి కథ!

పాండవుల పట్టుదల!

ఇవన్నీ మన కళ్ళముందు జరగకున్నా సాక్ష్యాలున్నాయి.

మన స్వాతంత్ర్య యుద్ధమే స్ఫూర్తిగా తీసుకో... పనికిరాని రాయిని శిల్పి శిల్పంగా మార్చినట్లు నీ జీవిత గమనానికి సారథివి, వారధివి నువ్వే అవ్వు.

ఏటికి ఎదురీదటమేనే జీవితం అంటే!

ముళ్ళదారిని పూలబాటగా మార్చుకోవడమేనే జీవితం అంటే!

ఏదీ లేదని తేలిపోయిన జీవనంలో ... నో... నో.. ఇంకా ఏదో ఉంది అని ముందుకు సాగిపోవడమేనే జీవితం అంటే!

వీటన్నింటికి కొంత నేర్పు, ఓర్పు అవసరం అన్నది నిర్వివాదాంశం.

చెడటం క్షణాల్లో పని. కానీ చెడిపోకుండా ఉండటం... జీవితానికి సరిపడా ప్రశ్న ఆలోచించు. నిన్ను నువ్వు సర్దుకో, మీ వారు సర్దుకునేలా చెయ్. తొందరపడి ముందర జీవితం పాడుచేసుకోకు. ముక్కలైన నీ మనసు అద్దాన్ని ఓపిగ్గా అతికేయి. ఏదీ వృథా కాదు. శ్రమ, పట్టుదల వృథా కావు. సరైన మూల్యాన్ని అవి చెల్లించక తప్పవు. నిన్నొదిలి అపహాసం చేసి వెళ్ళిపోయిన జీవితం నిన్నే వెతుక్కుంటూ వస్తుంది. కాలింగ్ బెల్ మ్రోగుతోంది. మా శ్రీవారొచ్చినట్టున్నారు.

ఉండనా మరి!

ఎప్పటికీ నీ స్నేహితురాలు

అంకిత ❋

# పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికలు

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికలో పాఠకులు పాల్గొనడానికి అవకాశం కల్పించే కొన్ని ప్రత్యేకమైన శీర్షికలను ప్రచురిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

ఈ క్రింద పేర్కొన్న శీర్షికలలో దేనిని గురించైనా పాఠకులు తమ అనుభవాలను అరఠావు పేజీకి మించకుండా వ్రాసి పంపవచ్చును. మాకు అందిన రచనలలో ప్రచురణ యోగ్యంగా వున్నవాటిని స్వీకరించి, పంపినవారి ఫోటో చిరునామాలతో ప్రచురిస్తాము. ప్రచురించిన ప్రతి రచనకు పారితోషికం అందజేస్తాము.

## శీర్షికలు:

1. మరపురాని సంఘటన.
2. మోసపోయిన సందర్భం.
3. కథకాని కథ. (మీ అనుభవంలోని విచిత్రమైన వింత సంఘటన)
4. టెలివిజన్‌లో మీరు చూస్తున్న సీరియల్స్‌పై మీ అభిప్రాయాలు.
5. మీ ప్రాంతంలో ఏం జరుగుతోంది/జరగడంలేదు.
6. నేను చూసిన మొదటి సినిమా.
7. నాకు నచ్చిన ఉద్యోగం/వృత్తి/వ్యాపారం.
8. మా వారితో/ఆవిడతో తొలి పరిచయం.
9. మా ఇంట్లో "చిచ్చర పిడుగు" మీ ఇంట్లో పిల్లలతో జరిగిన మరువలేని అద్భుతమైన అనుభవం.

**మీ రచనలను - సంపాదకుడు, ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రిక, పోస్ట్ బ్యాగ్ నెం.399, మైలాపూర్, చెన్నయ్- 600 004. చిరునామాకు పంపగోరుతున్నాము.**

**- సంపాదకుడు**